


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 227 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 19 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## సానుకూల ధోరణిలో భారత్-అమెరికా సంబంధాలు

భారత్, అమెరికా ల మధ్య సంబంధాలు సానుకూల ధోరణిలో ఉన్నాయని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. స్పేస్‌ఎక్స్ స్టార్‌బేస్ స్థావరంలో భారత్‌కు చెందిన వ్యాపారవేత్తలతో మస్క్ సమావేశమయ్యారు.



లండన్: భారత్, అమెరికా ల మధ్య సంబంధాలు సానుకూల ధోరణిలో ఉన్నాయని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. స్పేస్‌ఎక్స్ స్టార్‌బేస్ స్థావరంలో మిగతా 2లో

## అమెరికన్లకు 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' తప్పదు

భరించలేని స్థాయిలో టారిఫ్‌లు విధిస్తానని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తున్న నేపథ్యంలో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందించారు.



భరించలేని స్థాయిలో టారిఫ్‌లు విధిస్తానని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తున్న నేపథ్యంలో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందించారు.ట్రంప్ సుంకాలు పెంచితే అమెరికన్లకు కూడా 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' మిగతా 2లో

## 30 ఏళ్లుగా ఈ దుర్మార్గులు నన్ను వేధిస్తున్నారు



- నాపై సోషల్ మీడియాలో వేధింపులు.. బాబుకు బాధ్యత లేదా?
- గత 30 ఏండ్లుగా ఈ దుర్మార్గులు తనను వేధిస్తున్నారని దివంగత ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి అన్నారు.
- తన పై మీకు ఎందుకు కక్ష ఎందుకని, తానే తప్పు చేశానని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి అన్నారు.

హైదరాబాద్: గత 30 ఏండ్లుగా ఈ దుర్మార్గులు తనను వేధిస్తున్నారని దివంగత ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి అన్నారు. తన పై మీకు ఎందుకు కక్ష ఎందుకని, తానే తప్పు చేశానని ఏపీ సీఎం చంద్రబాబును మిగతా 2లో

## ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం

తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నామన్న లోకేశ్

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ , నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.

నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణమన్నారు.

తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పునర్నిర్మించడంపై చర్చిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. త్వరలోనే పార్టీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు.

త్వరలోనే పార్టీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని వెల్లడి

తెలంగాణలో 1.60 లక్షల మంది సభ్యత్వాలు తీసుకున్నారన్న లోకేశ్

**తెలంగాణలో 1.60 లక్షల మంది సభ్యత్వాలు తీసుకున్నారు**




హైదరాబాద్: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ , నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు

## అమిత్ షా కు ఆంధ్రాలో పర్యటించే హక్కు లేదు

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా శనివారం ఏపీలో పర్యటిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేయగా అమిత్ షా పర్యటనను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలుపాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని ట్విటర్‌లో ఆరోపించారు.



అమరావతి : కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా శనివారం ఏపీలో పర్యట ిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేయగా అమిత్ షా పర్యటనను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలుపాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమా నించిన అమిత్ షా ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని ట్విటర్‌లో ఆరోపించారు. అమిత్ షా పర్యటనను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మిగతా 2లో

## నా జీవితం టీడీపీకే అంకితం



- ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి అంచలం చెలుగా ఎదిగారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.
- ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుల ఎదిగారని తెలిపారు.
- పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకు రాగలిగారని.. బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.

అమరావతి : ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగారని మిగతా 2లో

## భారత్‌ను విశ్వగురువుగా నిలబెడతాం

**ఢిల్లీలో కాంగ్రెస్‌కు దిక్కులేదు: కిషన్‌రెడ్డి**

ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

'కాంగ్రెస్‌కు ఢిల్లీలో దిక్కు లేదు.. ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు.

కాంగ్రెస్‌కు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు కూడా మద్దతివ్వడం లేదు.



హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అంశంపై మీడియాతో మాట్లాడారు.'కాంగ్రెస్‌కు ఢిల్లీలో దిక్కు లేదు..ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు. మిగతా 2లో

## సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ ఎన్టీఆర్‌కు ఎన్నో రికార్డ్స్

స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు, అభిమానులు నివాళులు అర్పిస్తున్నారు. విజయవాడ పటమట సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్) పూలమాల వేసి నివాళులు అర్పించారు.



అమరావతి,: స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు, అభిమానులు నివాళులు అర్పిస్తున్నారు. విజయవాడ పటమట సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్) పూలమాల వేసి నివాళులు అర్పించారు. మిగతా 2లో

## నీటి వాటాల్లో అన్యాయం.. బీఆర్ఎస్ వైఫల్యమే!




- గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే పదేళ్లుగా కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సాగునీటి శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.
- న్యాయమైన నీటి వాటా దక్కించుకోవడంలో బీఆర్ఎస్ సర్కారు ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే పదేళ్లుగా కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు మిగతా 2లో

## సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

సబ్‌ప్లాన్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఎస్సీ, ఎస్టీ రైతుల ఆదాయాలు పెంచాలి

పట్టణాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి కల్పించాలి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో భాగంగా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులను నూరు శాతం ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.


సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

కేటగిరీలవారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా వెల్లడించాలని స్పష్టం చేశారు.



హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో భాగంగా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులను నూరు శాతం ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా 2లో

## రెచ్చగొట్టే మాటలు నమ్మవద్దు




విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరుగుతోందని అందులో భాగంగానే కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.

సికింద్రాబాద్: విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌కు మిగతా 2లో

# అమిత్ షా కు ఆంధ్రాలో పర్యటించే హక్కు లేదు



వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని సూచించారు. దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి. తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అంటే దేశ ద్రోహంతో సమానమని అన్నారు.దేశ ద్రోహుల వ్యాఖ్యలను ఖండించకుండా, క్షమాపణలు చెప్పాలని అడగకుండా, అతిథి మర్యాదలు చేసే వాళ్ళు కూడా ఈ దేశానికి ద్రోహం చేసినట్లేనని ఏపీలో కూటమి నాయకులను విమర్శిం చారు. రాష్ట్రంలోని దళిత, బహుజన, ఆదివాసీ, మైనారిటీ ప్రజల మీద గౌరవం ఉంటే అమిత్ షాతో బహిరంగ క్షమాపణలకు డిమాండ్ చేయాలని కోరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టే అర్హత లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమిత్ షా పర్యటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా షర్మిల స్పందించారు. అమిత్ షా వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని పార్టీ నాయకత్వానికి పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని, తక్షణం మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అంటే దేశ ద్రోహంతో సమానమని వైఎస్ షర్మిల అన్నారు.నిండు సభలో అంబేద్కర్‌ను హేళన చేస్తూ మాట్లాడిన అమిత్ షా దేశ ద్రోహి అని విమర్శించారు. దేశ ద్రోహుల వ్యాఖ్యలను ఖండించకుండా, క్షమాపణలు చెప్పాలని అడగకుండా, అతిథి మర్యాదలు చేసే వాళ్లు కూడా ఈ దేశానికి ద్రోహం చేసినట్లేనని ఆరోపించారు. వారితో వేదిక పంచుకొనే పార్టీలు, మౌనంగా ఉండే పార్టీలు దేశానికి ద్రోహం చేస్తున్నాయని వైఎస్ షర్మిల ఆక్షేపించారు. కూటమిలోని టీడీపీ, జనసేనలను, అలాగే వైసీపీని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని దళిత, బహుజన, ఆదివాసీ, మైనార్టీ ప్రజల మీద కూటమి నేతలకు గౌరవం ఉంటే అమిత్ షాతో బహిరంగ క్షమాపణలు చెప్పించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

తీసుకోవడం గర్వకారణమన్నారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు."ఎన్టీఆర్ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా తదితర సంస్కరణలు తీసుకొచ్చారు. ఆయకు తప్పనిసరిగా భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం. తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. విశాఖ ఉక్కును కాపాడుకుంటున్నాం. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది" అని నారా లోకేశ్ తెలిపారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పునర్నిర్మించడంపై చర్చిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. త్వరలోనే పార్టీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. తెలంగాణలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని... పార్టీపై తెలంగాణలో ఆశ, అభిమానం ఉన్నాయని అన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు లేకుండానే ఇంతమంది సభ్యత్వాలు తీసుకోవడం గొప్ప విషయమని చెప్పారు. దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తెలుగువారిని మదరాసీలు అనేవారని... అలాంటి పరిస్థితుల్లో తెలుగువారంతా మేము తెలుగువారమని గర్వంగా చెప్పుకునేలా ఎన్టీఆర్ చేశారని లోకేశ్ చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎన్టీఆర్ కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన తాతయ్య ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు. "యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మా తాతగారే నాకు నిత్యస్ఫూర్తి. ఆయన వర్ధంతి సందర్భంగా ఇవే నా ఘన నివాళులు" అని నారా లోకేష్ స్మరించుకున్నారు.కాగా.. ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు టీడీపీ ఏర్పాట్లు చేసింది. ఏపీవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని టీడీపీ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఏపీవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడానికి నేతలు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. సమాజానికి ఉపయోగపడేలా పలు సేవాకార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాల వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. మైదుకూరులో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నివాళి అర్పించనున్నారు. నేడు కడపజిల్లా మైదుకూరులో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఎన్టీఆర్ వర్ధంతితో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు.

# సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేటగిరీలవారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా వెల్లడించాలని స్పష్టం చేశారు.అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సబ్‌ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో ఈ నెల 23న నిర్వహించబోయే సమావేశానికి హాజరు కావాలని శాఖాధిపతులను ఆదేశించారు. బడ్జెటేతర నిధుల వ్యయంలోనూ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అనే సంపూర్ణ సమాచారం అందించాలని సూచించారు. సబ్‌ప్లాన్ అమలుకు సంబంధించి గత ఎనిమిదేళ్లలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసి సెస్ రూపొందించిన నివేదికపై ఈ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

### అటవీ భూముల్లో వాణిజ్య పంటలు

అటవీ భూముల్లో వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్తు వినియోగించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాణిజ్య పంటలతోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పంటలతో ఆదివాసీ, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మూసీ పునర్జీవనం పథకంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి, వారికి వడ్డీ లేని రుణాలు అందించాలని సూచించారు. స్వయం ఉపాధి కింద పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సీనియర్ ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్,



దాన కిషోర్, ఎస్.శ్రీధర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ ఎన్టీఆర్‌కు ఎన్నో రికార్డ్స్



అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా అన్న ఎన్టీఆర్ అలుపెరగని యోధుడిలా ఎన్నో రికార్డ్స్ సృష్టించారన్నారు. తెలుగు దేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి పార్టీని తీసుకువచ్చి అరుదైన రికార్డ్ సృష్టించారని తెలిపారు.మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్‌కు కోటి సభ్యత్వాలతో ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. పేదవాళ్లకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనికుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముందు వెళ్లారన్నారు. టీడీపీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ సొంతమన్నారు. రాజకీయాలలో నైతిక విలువలు పాటిస్తూ, ప్రతి పేదవాడి అభివృద్ధిని ఆకాంక్షించిన రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ రంగంలో ఎన్నో సంచలనాలు సృష్టించి, ఢిల్లీలో కూడా తెలుగు వాడి సత్తా చూపించిన ఘనుడు ఎన్టీఆర్ అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పేదవాడికి పక్కా గృహాల పథకానికి పునాది వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో ప్రతి వర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించి ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు.అటు స్వగ్రామం నిమ్మకూరులో స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ బసవతారకం విగ్రహాలకు పూలమాలలతో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, కూటమి నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ.. తెలుగువారి మనసుల్లో అన్న ఎన్టీఆర్ చిరంజీవిగా నిలిచి ఉంటారన్నారు. 29 ఏళ్లు గడిచినా ఎన్టీఆర్ స్మృతులు నేటికీ ప్రజల కళ్ల ఎదుట మెదులుతున్నాయన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడని.. ఎన్టీఆర్‌ను తెలుగుజాతీ ఎన్నటికీ మరువదని అన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో.. సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా ప్రజలు మంచి కోసం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే రాజా వెల్లడించారు.

# నా జీవితం టీడీపీకే అంకితం



మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుల ఎదిగారని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకు రాగలిగారని.. బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత , మంత్రులు అచ్చెన్నాయుడు , పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగారన్నారు. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుల ఎదిగారని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకు రాగలిగారని.. బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించింది ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఒక ప్రాంతీయ పార్టీకి అధ్యక్షుడైన ఎన్టీఆర్ ఆనాడు దేశంలో ఉన్న పార్టీలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను పునికి పుచ్చుకొని చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారన్నారు. "నాకు ప్రాణం తెలుగుదేశం పార్టీ. నా జీవితం తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకి అంకితం" అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ఢిల్లీ

# భారత్‌ను విశ్వగురువుగా నిలబెడతాం



కాంగ్రెస్‌కు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు కూడా మద్దతివ్వడం లేదు. అసలు వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఉంటే ఇలాంటి చర్చే ఉండదు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి ఈజీ గా ఉంటుంది'అని చెప్పారు. కాగా, ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరనున్నాయి.అదే నెల 8వ తేదీన ఫలితాలు వెల్లడవుతాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఢిల్లీలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. కొందరు నేతల మాటలు హద్దులు మీరుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) భావిస్తుండగా ఆప్‌ను ఈసారైన ఓడించి ఢిల్లీ పీఠాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ గట్టిగా పనిచేస్తోంది.ఢిల్లీలో పేరుకు ముక్కోణపు పోటీ ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం? ఆప్, బీజేపీ మధ్యనే ఉండనుందని తెలుస్తోంది. కేసుల నేపథ్యంలో సీఎం పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్ మళ్లీ ఎన్నికల్లో గెలిస్తేనే సీఎం పదవి చేపడతానని ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌ను విశ్వగురువుగా నిలపడమే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని.. రాజ్యాంగం విలువలను, అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేసేందుకే 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యక్రమం అన్నారు. ఈ నెల 26 నుంచి 2026 జనవరి 26 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శుక్రవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని అనేకసార్లు సవరణ చేశారని, కోర్టు తీర్పులను సైతం వ్యతిరేకించారని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన కాంగ్రెస్ ఇప్పుడు నీతులు చెబుతుందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు, బంగారు శృతి, కొల్లి మాధవి, జి.ఆనంద్‌గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల ధోరణిలో భారత్-అమెరికా సంబంధాలు

మొదటి పేజి తరువాయి



భారత్‌కు చెందిన వ్యాపారవేత్తలతో మస్క్ సమావేశమయ్యారు .ఇందులో భాగంగా మాట్లాడుతూ భారత్, అమెరికాల మధ్య మెరుగైన వాణిజ్య సంబంధాలకు తన మద్దతు ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య సాంకేతికత, అంతరిక్ష అన్వేషణ రంగాలలో సహకారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచ దేశాల్లో భారత్ పాత్ర మెరుగవుతోందని అన్నారుఇండియా గ్లోబల్ ఫోరమ్ నేతృత్వంలోని భారతీయ పారిశ్రామికవేత్తలు, స్పేస్ ఎక్స్ అత్యాధునిక అంతరిక్ష పరిశోధన సౌకర్యాలను సందర్శించారు. దీనికి చెందిన స్టార్‌షిప్ ఫ్లైట్ 7 ప్రయోగాన్ని వీక్షించారు. సాంకేతికతతో నడిచే సుస్థిరమైన భవిష్యత్తును రూపొందించడంలో భారత్‌కు ప్రపంచ దేశాలు సహకారం అందిస్తున్నాయని.. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలబడే రోజు త్వరలోనే వస్తుందని ఇండియా గ్లోబల్ ఫోరమ్ వ్యవస్థాపకులు మనోజ్ లాడ్వా పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో క్రమంగా పురోగతి సాధిస్తున్న ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ ప్రతిష్ఠాత్మక 'స్టార్‌షిప్ ' ప్రయోగాలు చేస్తుందని కొనియాడారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతున్న సమయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ సారథి మస్క్‌తో చర్చలు ఇరుదేశాల సంబంధాల విషయంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు.అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ట్రంప్ 'డోజ్' ప్రాజెక్టు రూపొందించిన విషయం తెలిసిందే. దీనికి సంయుక్త సారథులుగా టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ , భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలను ట్రంప్ నియమించారు. తన ప్రభుత్వంలో సమర్థత పెంచేందుకు వీరు కృషి చేస్తారని తెలిపారు. ఏటా ప్రభుత్వం ఖర్చుపెడుతున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వీరిరువురిని ఆదేశించారు.

## అమెరికన్లకు 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' తప్పదు

మొదటి పేజి తరువాయి



తప్పదంటూ హెచ్చరించారు. ఈమేరకు విలేకరుల సమావేశంలో ఆమె వ్యాఖ్యానించారు అమెరికా, కెనడాల మధ్య దశాబ్దాల కాలంలో ఇదే అతిపెద్ద వాణిజ్య యుద్ధమని మెలానీ పేర్కొన్నారు. ఏ వాణిజ్యంలోనైనా కఠినమైన ప్రతిస్పందన తప్పకుండా ఉంటుందని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ తన హెచ్చరికలు అమలుచేస్తే ఎదుర్కొనేందుకు కెనడా సిద్ధంగా ఉందన్నారు. ఆ చర్య తమ వినియోగదారులు, కెనడా ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమరవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయలేకపోతే అమెరికా (%ఖూూ%)లో 51వ రాష్ట్రంగా చేరాలంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో (%జీబర్అఅ ౯తీబ౯ఎఖబ%)కు చురకలంటించారు. ట్రంప్ హెచ్చరికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కెనడా ఇప్పటికే స్పష్టంచేసింది. మరోవైపు ట్రూడో తన ప్రధాని పదవితో పాటు లిబరల్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఇటీవల ప్రకటించారు. తన వారసుడిని పార్టీ ఎంపిక చేసేవరకు ప్రధాని పదవిలో కొనసాగుతానని స్పష్టీకరించారు

## 30 ఏళ్లుగా ఈ దుర్మార్గులు నన్ను వేధిస్తున్నారు

మొదటి పేజి తరువాయి



ఉద్దేశించి అన్నారు. లక్షలాది మంది ముందే ఎన్టీఆర్ తనను పెళ్లి చేసుకున్నారని, భార్యగా ఇంటికి తీసుకొచ్చారని చెప్పారు. ఆయన ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనను వదిలేసి వెళ్లిపోయారని చెప్పారు. ఇప్పటికీ నా జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. '29 ఏండ్లుగా ఎన్టీఆర్‌కు దూరమై మనోవేదనకు గురవుతున్నా. నా ఫోన్ నంబర్‌ను ఎవరో టీడీపీ వాళ్లు సోషల్ మీడియాలో పెట్టారు. నిన్నటి నుంచి వరుసగా వెయ్యికిపైగా బెదింపు కాల్స్ వస్తున్నాయి. మీరు అనుకున్నా.. అనుకోకున్నా నేను మీ అత్తగారిని కాదా చంద్రబాబు. ఇలాంటి అవమానం నాకు జరుగుతుందే మీరు చూస్తూ ఉంటారా?. మీకు బాధ్యత లేదా?.ఇన్నేండ్లు డబ్బులు ఉన్నా లేకున్నా ఎవరినీ చేయిచాచి అడుగలేదు. ఎన్టీఆర్ గౌరవం కాపాడేలా బతుకుతున్నా. నాపై కక్ష ఎందుకు, నేనేం తప్పు చేశా. ఎన్టీఆర్ పేరుతో మీరంతా లక్షల కోట్లు సంపాదించారు. అలాగే పెద్దాయన్ను సాగనంపారు. నాపై జరుగుతున్న వేధింపులపై స్పందించాల్సిన బాధ్యత మీకు లేదా' అంటూ చంద్రబాబును ప్రశ్నించారు.సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై స్పందించాల్సిన బాధ్యత మీకు లేదా చంద్రబాబు అని ప్రశ్నించారు నందమూరి లక్ష్మీపార్వతి. మీరు అనుకున్నా.. అనుకోకున్నా మీ అత్తగారిని కదా చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. అలాగే, ఎన్టీఆర్ గౌరవం కాపాడేలా తాను బ్రతుకుతున్నట్టు తెలిపారు.నేడు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు నందమూరి లక్ష్మీపార్వతి. ఇదే సమయంలో ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ..'29 ఏళ్లుగా ఎన్టీఆర్‌కు దూరమై మనోవేదనకు గురవుతున్నాను. నా ఫోన్ నెంబర్‌ను ఎవరో టీడీపీ వాళ్లు సోషల్ మీడియాలో పెట్టారు. నిన్నటి నుంచి వరుసగా వెయ్యికిపైగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి.మీరు అనుకున్నా.. అనుకోకున్నా మీ అత్తగారిని కదా చంద్రబాబు. ఇలాంటి అవమానం నాకు జరుగుతుంటే మీరు చూస్తూ ఉంటారా?. ఇన్నేళ్లు డబ్బులు ఉన్నా లేకున్నా ఎవరినీ చేయిచాచి అడగలేదు. ఎన్టీఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నాను. నామీద ఎందుకు మీకు కక్ష.. నేనేం తప్పు చేశాను. ఎన్టీఆర్ పేరుతో మీరంతా లక్షల కోట్లు సంపాదించారు. అలాగే పెద్దాయన్న సాగనంపారు. నాపై జరుగుతున్న వేధింపులపై స్పందించాల్సిన బాధ్యత మీకు లేదా చంద్రబాబు' అని ప్రశ్నించారు.ఇదిలా ఉండగా.. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ , కల్యాణ్ రామ్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వారితో పాటు నందమూరి బాలకృష్ణ , రామకృష్ణ లు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళు లర్పించి నటుడిగా, నాయకుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. చంద్రబాబు కూడా ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించనున్నారు.

## నీటి వాటాల్లో అన్యాయం.. బీఆర్ఎస్ వైఫల్యమే!

మొదటి పేజి తరువాయి

అన్యాయం జరిగిందని సాగునీటి శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. న్యాయమైన నీటి వాటా దక్కించుకోవడంలో బీఆర్ఎస్ సర్కారు ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తాజా తీర్పుపై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఆయన సుదీర్ఘ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణలో ఉన్న పరీవాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా వాటాలు పెరగాలని తొలినుంచి కాంగ్రెస్ పార్టీనే పోరాటం చేస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కొద్ది నెలలకే 2015 జూన్‌లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని గుర్తుచేశారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాణకు 299, ఏపీకి 512 టీఎంసీల నీటిని వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మండిపడ్డారు. ఆ చీక టి ఒప్పందంతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కృష్ణా జలాల్లో ఏపీకి 70 శాతం, తెలంగాణకు 30 శాతం వాటా మేరకు ఒప్పుకుని బీఆర్ఎస్ అన్యాయం చేస్తే.. తెలంగాణకు 70 శాతం వాటా రావాలనే వాదనను లేవనెత్తింది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ నిలదీసినందుకే సెక్షన్ 3 అంశం తెరపైకి వచ్చిందని చెప్పారు. గత ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కేంద్ర ప్రభుత్వం టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)కు ఓకే చెప్పింది తప్ప.. ఇందులో బీఆర్ఎస్ గొప్పతనమేమీ లేదని అన్నారు. నదీ జలాల వాటాలను తేల్చకుండా జాప్యం జరగడంలో బీఆర్ఎస్ ప్రధాన దోషి అని నిందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్రిజేశ్ ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు చేయాలని కేంద్రంపై ఒత్తిడి పెంచామని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్‌కు ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

## రెచ్చగొట్టే మాటలు నమ్మవద్దు

మొదటి పేజి తరువాయి

అనుగుణంగా రోడ్ల విస్తరణ జరుగుతోందని అందులో భాగంగానే కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్‌లో భాగంగా భూముల సేకరణకు సంబంధించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో చిన్నతోకట్ట కమ్యూనిటీహాలులో స్థానికులతో శుక్రవారం ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూములు కోల్పోతున్న బాధితులతో ఆయ న మాట్లాడారు. చట్టప్రకారమే అందరికీ నష్టపరిహారం అందజేస్తామని అన్నారు. సంతృప్తికర స్థాయిలో నష్టపరిహారం ఇప్పించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భూసేకరణలో ఎక్కడైనా ఆలయాల భూమి సేకరించాల్సి వస్తే అక్కడ కూడా భక్తులు, ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కుతున్న ఉల్లిగడ్డ?



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 18: ఖరీఫ్, రబీ సీజన్లలో ఉల్లి సాధారణ సాగు విస్తీర్ణం 87వేల 500 ఎకరాలు కాగా ఏటా సరాసరిన 5.25 లక్షల టన్నుల దిగుబడులు వస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. ఇప్పటి వరకు కేవలం 20వేల 400 ఎకరాల్లోనే ఉల్లిని సాగు చేశారు. అక్టోబర్ నెలలో మార్కెట్లో గుట్టలు గుట్టలుగా కనిపించిన ఉల్లి, ఇప్పుడు భారీగా తగ్గిపోయాయి, దీంతో ఈ మధ్యకాలంలో ఉల్లి రేటు విపరీతంగా పెరిగిపోయాయి మూడు నెలల ముందు 20 రూపాయలు ఉన్న ధర ఇప్పుడు పలుచోట్ల 50 నుండి 60 రూపాయలకు అమ్ముతున్నారు. ముందు ముందు ఈ రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. ఇక ఏపీ తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్ణాటకలో ఇప్పటికే కిలో 100 రూపా యలకు అమ్ముతున్నారు. తల్లి లాంటి ఉల్లిగడ్డ ధరలపై ప్రభుత్వాలు ముందుగానే దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసినా

## :- చౌక ధాన్యపు డిపో డీలర్లు



చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 18: హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దేశాల మేరకు ఈరోజు చిలమత్తూరు మండలం తహసిల్దార్ కు చౌక ధాన్యపు డిపో డీలర్లు అందరూ కలిసి ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత వైసిపి ప్రభుత్వంలో చౌక ధాన్యపు డిపో డీలర్లు కలిసి ప్రతి ఒక్కడీలరు 20 నుంచి 30 క్వింటాళ్లు బఫర్ పెట్టారు దాన్ని తిరిగి చెల్లించుకోకుండా వారు తప్పించుకున్నారు వాటిని వెంటనే రికవరీ చేసి ప్రస్తుతం ఉన్న డీలర్లకు అందజేయాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్,డీలర్లు సురేంద్రయాదవ్, నరసింహయ్య, మల్లి రెడ్డిగంగాధర్, వేమన్న,మురళి, ముద్దన్నరాజు,ఉరుమునందునప్ప, లక్ష్మన్న,మిగతా డీలర్లు పాల్గొని ఇవ్వడం జరిగింది

## ముంటిమడుగు కేశవరెడ్డి ఘన నివాళి



గార్లదిన్నె(కదిలించే వార్త) జనవరి 18: శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వృద్ధులకు పండ్లు ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు , జడ్పీటీసీలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ,అభిమానులు పాల్గొన్నారు.

## బంటుపల్లిలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



రణస్థలం (కదిలించే వార్త) జనవరి 18: రణస్థలం మండల బంటుపల్లి పంచాయితీ లో ఈరోజు నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ (న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్) కార్యక్రమం సర్పంచ్ రజని ఎన్ ఈ ఆర్ అధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్ సతీమణి స్థానిక సర్పంచ్ రజనీ ఎన్ ఈ ఆర్ తో పాటు కూటమి నేతలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

ఎన్ ఈ ఆర్



రణస్థలం (కదిలించే వార్త) జనవరి 18: టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఎచ్చర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) నివాళులు అర్పించారు, రణస్థలం మండల కేంద్రంలో ఎన్ ఈ ఆర్ ఆద్వర్యంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి తీర్చేలా పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడని ఎన్టీఆర్ని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ వర్ధంతిని ఘనంగా

## నిర్వహించిన తులసి రెడ్డి దంపతులు.



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 18: స్వర్గీయ 29 వ వర్ధంతిని శనివారం వేంపల్లి లో తులసి రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కారణ జన్ము డు, యుగ పురుషుడని కొనియాడారు. తెలుగు చలన చిత్ర వినీలాకాశంలో ,రాజకీయ రంగం లో ఆయన ఒక ధృవతార అన్నారు బడుగు,బలహీన వర్గాల వారికి కూడు,గూడు,గుడ్డ అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త అని శ్లాఘించారు సమాజమే దేవాలయం,సామాన్య మానవుడే దేవుడు,ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన నూతన సిద్ధాంత కర్త తెలుగు భాష పునరుజ్జీవనానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ తెలుగు గంగ,గాలేరు - నగరి,హంద్రీ - నీవా సానీటి ప్రాజెక్టులు మానస పుత్రికలు యన్టీఆర్ జీవితం ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు.

## పరిసరాల పరిశుభ్రత .. అందరి బాధ్యత

-కొర్రకోడు సర్పంచ్ చంద్రశేఖర్



కూడేరు (కదిలించే వార్త) జనవరి 18: మన ఇంటి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవడాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని కొర్రకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ సూచించారు. శనివారం కూడేరు మండల పరిధిలోని కొర్రకోడులో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై అధికారులు, ప్రజా ప్రతినిధులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ,సచివాలయ ఉద్యోగులు ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


## స్పర్శ లేని మచ్చలుంటే కుష్టు వ్యాధి కావొచ్చు

-కుష్టు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ తిప్పే స్వామి



కూడేరు (కదిలించే వార్త) జనవరి 18: శరీరంపై రాగిరంగులో స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్టు వ్యాధి కావచ్చని కుష్టు డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ తిప్పేస్వామి అన్నారు. శనివారం ఆయన కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సురేందర్ రెడ్డి , సిబ్బందితో కలిసి కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియం లెప్రో అనే బ్యాక్టీరియా ద్వారా ఈ కుష్టు వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ప్రాథమిక దశలోని వ్యాధిని గుర్తించి చికిత్స పొందితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఇంటింటా కుష్టు సర్వే జరుగుతుందన్నారు .ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి కుష్టు సర్వేకి సహకరించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రవీంద్ర , ఫార్మసిస్టు వేణుగోపాల్,ఎంఎల్ హెచ్ పి లు ,ఏఎన్ఎంలు , హెల్త్ అసిస్టెంట్లు రమేష్, శివప్రసాద్ ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అనంతపురము జిల్లా కమిటీ సమావేశం







అనంతపురం (కదిలించే వార్త) జనవరి 18: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా కమిటీ సమావేశం.. హాజరైన జిల్లా కమిటీ కార్యవర్గం, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు,



ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి. ముందుగా మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నాయకులు క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి ఏడు నెలల్లోనే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై









గ్రామ స్థాయి నుంచి పోరాటం చేద్దాం నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను త్వరలోనే నియమిస్తాం త్వరలో జిల్లా వైసీపీ కార్యాలయం ప్రారంభం.. అన్ని నియోజకవర్గాల్లోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు అందుబాటులోకి రావాలి.

సమన్వయకర్తలు, జిల్లా కమిటీలోని నాయకులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి. ప్రజలకు ఏ సమస్య వచ్చినా మన పార్టీ ఆఫీస్ గుర్తుకు రావాలి. అక్కడికి వెళ్తే సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడతాయన్న భరోసా కల్పించాలి. పార్టీ ఒక్క పిలుపు ఇస్తే గ్రామ స్థాయి నుంచి క్యాడర్ కదలాలి. వైసీపీకి లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారు. వాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జమిలి వస్తాయో లేదో తెలియదు. అంతకుముందే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అందరూ సమాయత్తం కావాలి. కార్యకర్తల విషయంలో గతంలో జరిగిన తప్పిదాలు జరగవు. తప్పకుండా పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది. అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేస్తున్నారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొందాం. వైసీపీ బలోపేతంపై సూచనలు, సలహాలు ఇచ్చిన నియోజకవర్గాల సమన్వయకర్తలు.. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దామని, అందరూ ఐకమత్యంతో కలిసి ముందుకెళ్దామని పిలుపు వైసీపీ జిల్లా కమిటీ సమావేశం తర్వాత ప్రెస్‌మీట్ అనంత వెంకటరామిరెడ్డి





కామెంట్స్ హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విఫలం అయ్యారు. ధనార్జనే ధ్యేయం గా టీడీపీ కూటమి నేతలు పాలన సాగిస్తున్నారు ప్రజాసమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం టీడీపీ కూటమి ఎమ్మెల్యేల కనుసన్నల్లో పోలీసులు పనిచేయడం బాధాకరం క్షేత్ర స్థాయి లో వైఎస్సార్ సీపీ ని బలోపేతం చేస్తాం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో తీర్మానం చేశాం వైఎస్ జగన్ కృషి వల్లే

విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11500 కోట్లు మంజూరు విశాఖ స్టీల్ ప్లాంట్ కు క్యాపిటీవ్ మైన్ కేటాయించాలి



విశాఖ స్టీల్ ప్లాంట్ ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం చేయాలి

**ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కామెంట్స్**



చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలపై ధీటుగా పోరాటం చేస్తాం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ వల్ల చంద్రబాబుకే నష్టం వాటిల్లింది టీడీపీ కూటమి ప్రభుత్వంలో లుకలుకలు మొదలయ్యాయి మిత్రపక్షమే టీడీపీని మింగేస్తుందని రాజకీయ విశ్లేషకులు బహిరంగంగా చెబుతున్నారు

**మాజీ ఎంపీ తలారి రంగయ్య కామెంట్స్**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల గొంతుక పనిచేస్తుంది అన్నారు.

## పారిశుధ్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి

ఎంపిడిఓ కుళాయమ్మ -



వేంపల్లె ..(కదిలించే వార్త) జనవరి 18: పారిశుధ్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించి మండలాన్ని ఆదర్శంగా నిలిపేందుకు అందరూ సహకరించాలని ఎంపిడిఓ కుళాయమ్మ పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని పురవీధుల గుండా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని ప్రజలు తమ ప్రాంతాలను పరిశుధ్యంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామంలో కూడ పరిశుభ్రత అనేది ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరిశుభ్రత అనేది ఉంటే రోగాలు కూడ మన దరికి చేరవన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతను పాటించాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఆయా కూడ కూడళ్లలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జున రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శులు కోండయ్య, వర ప్రసాద్ రెడ్డి, వెంకట ప్రసాద్ తో పాటు పంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 18: కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటి నిర్మూలనకు ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి స్వాతి సాయి పేర్కొన్నారు. శనివారం తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ఈనెల 20 వ తేది నుండి ఫిబ్రవరి 2 వ తేది వరకు ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి స్పర్శ లేని మచ్చలు, పోడలను గుర్తించాలని కోరారు. అలాగే పోడలు, స్పర్శ లేని మచ్చలు ఉన్న వారికి ప్రభుత్వం ఆసుపత్రికి పంపించి వైద్యం చేయించాలని కోరారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి కూడ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం, సిహెచ్ఓ వెంకటరత్నం, ఎంపిహెచ్ఇఓ ఫక్రుద్దీన్, సూపర్ వైజర్ వెంకట లక్ష్మీ, అరుణ దేవి, అంకయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదవాడికి కూడు,గూడు,

## గుడ్డ ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్

-చక్రాయపేట జడ్పీటీసీ



చక్రాయపేట (కదిలించే వార్త) జనవరి 18: చక్రాయపేట మండల జడ్పీటీసీ తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనతో తీయించుకున్న ఫోటోతో ఎన్టీఆర్ ను గుర్తు చేసుకున్నారు.తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.అప్పట్లో తనకు రెస్కో ఛైర్మన్ పదవి కూడా నందమూరి తారకరామారావు ఇచ్చారని అలాంటి నాయకునికి నివాళులర్పించడం పూర్వజన్మ సుకృతమన్నారు. చక్రాయపేటలో ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం,తెలుగు జాతి కీర్తి కిరీటం,తెలుగు జాతి పౌరుషం,తెలుగు నేల గుండెల్లో ఎన్నటికీ చెదరని జ్ఞాపకమని అన్నారు.తెలుగు వారి హృదయాలలో చిరకాలం కొలువయ్యే యుగ పురుషుడు విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు కీర్తి అజరామరం అని పేర్కొన్నారు.ఎన్టీఆర్ తనకు రాజకీయంలో ఓనమాలు దిద్దించిన మహోన్నతుడని తెలిపారు.ఈ సందర్భంగా తెలుగు ప్రజల గుండె చప్పుడు అయిన ఎన్టీఆర్ ను గుర్తు చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

## గండి క్షేత్రం లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**పంచముఖ ఆంజనేయ స్వామి ఆర్చి వద్ద ప్రతిజ్ఞ చేసిన ఆలయ సిబ్బంది..**



చక్రాయపేట (కదిలించే వార్త) జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గండి క్షేత్రంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా ఆలయ పరిసర ప్రాంతాలు పాపాఘ్ని నది తీరమున ఉన్నటువంటి మురికి బట్టలు ఇతర వ్యర్థ పదార్థాలను శుభ్రం చేసి ముళ్ళకంప చెట్లను నరికి వాటిని కాల్చారు. గండిలో ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదన్నారు. వ్యర్థాలను చెత్తకుండీలలో మాత్రమే వేయాలని ప్లాస్టిక్ వాడకాన్ని కూడా ఇప్పటికే గండి క్షేత్రంలో నిషేధించడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య అన్నారు. గండి క్షేత్రంలో ఉన్న ఆంజనేయస్వామి ఆర్చి వద్ద ఆలయ సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, , మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



## చలన చిత్ర రంగంలో ధృవతార ఎన్టీఆర్



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 18: తెలుగు చలన చిత్ర వినీలాకాశంలో ,రాజకీయ రంగం లో నందమూరి తారక రామారావు ఒక ధృవతారని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణ జన్ముడు, యుగ పురుషుడని కొనియాడారు. బడుగు,బలహీన వర్గాల వారికి కూడు, గూడు, గుడ్డ అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త ఎన్టీఆర్ అని శ్లాఘించారు. సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే దేవుడు, ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన నూతన సిద్ధాంత కర్త అన్నారు. తెలుగు భాష పునరుజ్జీవనానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ అన్నారు. తెలుగు గంగ, గాలేరు - నగరి,హంద్రీ , స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో బాలస్వామి రెడ్డి రామ గంగిరెడ్డి వెంకటస్వామి పి పి చంద్రయుడు పసుపులేటి వీరభద్ర షేక్ మొహమ్మద్ మడక శ్రీనివాసులు దక్క రమేష్ పూల బక్షు బాబు షరీఫ్ యుగంధర్ షేక్ ఫయాజ్ డీలర్ ఈశ్వరయ్య డాక్టర్ కరిముల్లా మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల (కదిలించే వార్త) జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని శింగనమల మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంను నిర్వహిస్తుందని. చెత్త కుప్పలు లేని సమాజం కోసం అందరమూ కృషి చేయాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని సూచించారు."స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" సాధనలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.



## 22న కడపలో జరిగే

## శోభాయాత్రను విజయవంతం చేయండి

-వేంపల్లెలో పోస్టర్ల ఆవిష్కరణ



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 18: కడప నగరంలోని మున్సిపల్ స్టేడియంలో అయోధ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 22వ తేది నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణోత్సవం,శోభా యాత్రను విజయవంతం చేయాలని హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నందారపు చెన్నకృష్ణా రెడ్డి కోరారు.ఈ సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లను,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల ప్రజలు,విశ్వ హిందూ పరుషత్సభ్యులు,హిందూ బంధువులు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని అన్ని పురవీధుల్లో శ్రీ రామ మహా శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. దాదాపు 50 రకాల సాంస్కృతిక కళా బృందాలతో,అతి పెద్ద భక్తి సౌండ్ సిస్టమ్లతో నిర్వహించబడుతుందన్నారు.లక్షలాది మంది భక్తులతో భారతదేశ చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో జరగబోయే ఈ శోభాయాత్రకు ప్రతి హిందు హిందువు భాధ్యతాయుతంగా పాల్గొనాలని కోరారు.ఈ విన్నపాన్ని మన్నించి ఇదే ఆహ్వానంగా భావించి శ్రీరామ కార్యాన్ని జయప్రదం చేయాలని కోరారు.గత సంవత్సరంలో కడపలో 2 లక్షల మందితో ఈ శోభా యాత్రను నిర్వహించి భారతదేశ వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా టిడిపి యువనేత సూరి పుట్టిన రోజు వేడుకలు



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 18: వేంపల్లెలో ఘనంగా టిడిపి నేత సింగారెడ్డి రజనికాంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. శనివారం టిడిపి నేత రజనీకాంత్ రెడ్డి పుట్టిన రోజు కావడంతో ఆయన అభిమానులు, స్నేహితులు కలిసి ఎంఎస్ ఫుట్ వేర్ షాపులో కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

# మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన మండల అధ్యక్షునిగా కోగిల అరవింద్, ప్రధాన కార్యదర్శిగా బొచ్చు నవదీప్





పరకాల (కదిలించే వార్త) జనవరి 18: పరకాల పట్టణ కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన మండల అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుకల ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే ప్రదర్శన కార్యక్రమానికి ప్రచారం చేయడంలో భాగంగా నూతన అనుబంధ సంఘాల నిర్మాణాలను పూర్తి చేయాలనే ఆదేశాలతో పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకు శంకర్ మాదిగ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షునిగా కోగిల అరవింద్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బొచ్చు నవదీప్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నికల చేయడం జరిగినది. రాబోయే రోజుల్లో రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన విద్యార్థులను అధిక సంఖ్యలో భాగస్వాములను చేసి సభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పరకాల డిగ్రీ కళాశాల విద్యార్థులు రాజశేఖర్, రాకేష్ , నవనీత్ మాదిగలు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డప్పు కళాకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం





వరంగల్ (కదిలించే వార్త) జనవరి 18: వరంగల్ జిల్లా టియుడబ్ల్యూజే ( ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం వరంగల్ తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం భవనంలో యూనియన్ రాష్ట్ర నాయకుడు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తూర్పు జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వము నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్రకమిటీ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, సీనియర్ నాయకులు పిన్న శివకుమార్ గడ్డం కేశవమూర్తి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వడిచెర్ల శ్రీనివాస్, బుదారపు శ్రీనివాస్,జన్ను స్వామి,సామల సూర్య ప్రకాష్, మేరుగు రాజేంద్ర ప్రసాద్ ,వలిశెట్టి సుధాకర్,బాలవారి విజయ్ రాజ్,పాపని భాస్కర్, పెరుమాండ్ల మదు, చైతన్య జిల్లా జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

# తనకల్లు మాదిగ మరియు మాదిగ ఉప కులాలు జిల్లా కేంద్రంలో వినతి పత్రం రూపంలో అందించాలి:

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు,



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 18: శ్రీ సత్య సాయి జిల్లా కదిరి తనకల్లు మండల కేంద్రంలో అనంతపురం ఉమ్మడి జిల్లాకు వన్ మాన్ కమిషన్ చైర్మన్ వస్తున్న సందర్భంగా తనకల్లు లో ఉన్నటువంటి మాదిగ మాదిగ ఉపకులాలతోపాటు మిగతా 58 కులాలు తమకు వినతి పత్రాలను అనంతపురం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో సమర్పించడానికి మన మండల గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు,గృహనిర్మాణా లు,భూమి కొనుగోలు పథకం కాని,స్కిల్ డెవలప్మెంట్ గాని ఉద్యోగ నియామకాలుగాని కర్షకులకు,కార్మికులకు ఎలాంటి లబ్ధి జరగ లేదని విజ్ఞప్తి చేస్తూ అందుకనే అనంతపురం జిల్లా కరువుజిల్లా ఎడారి కాబోతున్న జిల్లా ఈ ప్రాంతంలో వ్యవసాయం చేయడానికి భూములు లేక వ్యవసాయ కూలీపనులు చేసుకోవడానికి అవకాశం లేక ఉపాధి లేక కర్ణాటక,తమిళనాడు, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాలకు వలసలు వెళ్లి జీవనం చేయుచు న్నాము మా పిల్లలు అభివృద్ధి చెందాలన్నా, విద్య అవకాశాలు అభివృద్ధి అవసరం, చదువుకున్న టువంటి విద్యార్థులకు ఉద్యోగాలు అవసరం,ఇతర సంక్షేమ పథకాలు అదే విధంగా రాజకీయ అభివృద్ధికి ఎస్సీలో 58 కులాలకు వర్గీకరణ అత్యవసరమని విజ్ఞప్తి చేయాల్సిన బాధ్యతను మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ మన మీద ఉంచాడు.కావున ప్రతి ఒక్కరూ ఈ సమాచారాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ తమ తమ వినతి పత్రం రూపంలో మన యొక్క మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు,కదిరి నియోజకవర్గ అధ్యక్షులు ఎం ఎం విశ్వనాథ్, తనకల్లు మండల అధ్యక్షులు కె.గంగరాజు,తనకల్లు పట్టణ అధ్యక్షులు ఎం రామకృష్ణ,తనకల్లు ఉపాధ్యక్షులు మహేష్ బాబు,ప్రచార కార్యదర్శి ఆనంద్ బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జి చిన్న కుల్లాయప్ప,చంద్రప్ప , పి నరసింహులు, వి రమణప్ప, హనుమంత్.గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ సురేష్ , బిజెపి నాయకులు నరేష్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి ఎన్టీఆర్... అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణయ్య



గార్లదిన్నె (కదిలించే వార్త) జనవరి 18: స్వచ్ఛమైన రాజకీయాలు స్ఫూర్తి ఎన్టీఆర్ తోనే ఆయన సిద్ధాంతం తోనే నేటికీ ప్రపంచమంతా నడుస్తుందని అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. అనంతరం శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని మర్తాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ ...తెలుగు ప్రజలు మరచిపోలేని నేత ఎన్టీఆర్ అంటూ ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకుచేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రాజకీయాల్లో నూతన అధ్యాయానికి ఎన్టీఆర్ నాంది పలికారని వెల్లడించారు. జానెడు పొట్టకు గుప్పెడు అన్నం పెట్టాలన్న లక్ష్యంతో తెలుగుదేశాన్ని స్థాపించి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగిన మహనీయుడు అంటూ కొనియాడారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా అడుగులు వేస్తూ పేదవాడిని గుడు గూడ సంకల్పమే పార్టీ సిద్ధాంతమని ఆయన అన్నారు.

# విమల్ సీడ్స్ మిర్చి ప్రదర్శన క్షేత్రంలో రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను ఎంచుకోవాలి

మారుతున్న వాతావరణానికి అనుకూలంగా సీడ్స్ వేసుకోవాలి

వైరస్ తెగుళ్ళ ను తట్టుకునే సీడ్స్ ను ఎంచుకోవాలి





పరకాల (కదిలించే వార్త) జనవరి 18: రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని, మారుతున్న వాతావరణానికి అనుకూలంగా అధిక వైరస్ వంటి తెగుళ్లను తట్టుకొని నిలబడే మిర్చి విత్తనాలను రైతులు సాగు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. విమల్ సీడ్స్ వారి అది శ్రీ 2277 అనే నూతన మిర్చి వంగడాన్ని భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, జూకల్ గ్రామానికి చెందిన గుర్రం మహేందర్ తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్నారు. మిర్చి పంట అధిక పూత,అధిక ఖాతా కాయడంతో ఆ వ్యవసాయ క్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి వంగడాలను ఎంచుకోవాలని, కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి అధిత్రి 2277 అనే వంగడం పరకాలలోని పరమేశ్వర ఆగ్రోస్ ఏజెన్సీ ద్వారా విక్రయించి రైతు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో చెట్లకు అధిక మిరపకాయలు పద్దాయని అధిక దిగుబడి సాధించవచ్చని,రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మిర్చి పంట, ఇతర పంటలు వేసేటువంటి రైతులు కూడా నూతన సాంకేతికతతో వచ్చేటువంటి వంగడాల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి బాగా దిగుబడి వచ్చే విధంగా ఉన్నట్లయితేనే అటువంటి నూతన రకాలను కొనుగోలు చేసి వేసుకోవాలని అన్నారు. చుట్టుప్రక్కల నుండి వచ్చినటు వంటి సుమారు 400 మంది రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మరియు పరమేశ్వర ఆగ్రో సీజన్సీస్ దేవ సతీష్ మరియు దేవ సందీప్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొదారి రాజు, నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఎవరికీ అందనంత ఎత్తైన శిఖరం..ఎమ్మెల్యే దగ్గుపాటి

అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం

ఆర్ట్స్ కళాశాల, జడ్పీ, అర్బన్,

జిల్లా కార్యాలయాల వద్ద జనసంద్రం

దగ్గుపాటి ఆధ్వర్యంలో నగరంలో

పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

నేటి సంక్షేమ పథకాలకు స్ఫూర్తి ఎన్టీఆరే..

ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం..

జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 18: ఎన్టీఆర్ అనే పేరే ఒక సంచలనమని.. ఆ పేరు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఇవాళ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ తర్వాత ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం, జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున వర్ధంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి లతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వందలాది టీడీపీ శ్రేణులు తరలిరావడంతో అక్కడ రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ఎక్కడ విన్నా జోహార్ ఎన్టీఆర్ నినాదాలే వినిపించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం 42ఏళ్ల క్రితం ఎన్టీఆర్ పార్టీ స్థాపించి..9నెలల్లోపే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్టీఆర్ ను మించిన నాయకుడు కాని నటుడు మరొకరు లేరని.. ఇక భవిష్యత్ లో కూడా రాలేరన్నారు. బడుగు, బలహీన వర్గాలను చట్ట సభలకు పంపి రాజకీయం చైతన్యం తీసుకొచ్చారన్నారు. 2రూపాయలకే కిలో బియ్యం తీసుకొచ్చి.. సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు. ఎన్టీఆర్ మరణం తర్వాత కష్టకాలంలో చంద్రబాబు ఆ బాధ్యతలు తన భుజ స్కందాల మీద వేసుకున్నారన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు





పార్టీని ఎన్నో మెట్లు ఎక్కించారని వివరించారు. కోటి సభ్యత్వాలు దేశంలో ఒక్క తెలుగుదేశం పార్టీకి తప్ప ఏ రాజకీయ పార్టీకి లేవని.. నారా లోకేష్ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టించామన్నారు. కార్యకర్తల జీవితానికి భరోసా ఇచ్చేలా సభ్యత్వాల నమోదు ఉందన్నారు. ఇదంతా ఆ రోజు ఎన్టీఆర్ పార్టీ పెట్టడం వలననే ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు సాగుతామన్నారు...

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ నగర్ లోని గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దోమతెరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అక్కడ పేదల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్న తర్వాత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా భోజనం వడ్డించారు. పార్టీ శ్రేణులు కూడా నగరంలోని 50డివిజన్లతో పాటు నాలుగు పంచాయతీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# బీసీ జనాభ ఎంత, ఎమ్మెల్యేలు ఎంతమంది: సర్కారులను నిలదీసిన బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ జే పూర్ణచచంద్ర రావు

– "పెరియార్ చెప్పినట్టు, ఆత్మగౌరవం లేని స్వాతంత్ర్యం స్వాతంత్ర్యమే కాదు, రాజకీయ స్వేచ్ఛ కన్నా గౌరవం మరింత ముఖ్యం"

అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 18: శనివారం, అనంతపురంలో బహుజన సమాజ్ పార్టీ మరియు బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కులగణన డిమాండ్ పై "మేమెంతో - మాకంత" అనే నినాదంతో జరిగిన మహాధర్నాలో కులగణన పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బీసీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఏపీ కోఆర్డినేటర్ మరియు రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచంద్రరావు ఇలా అన్నారు:








"తమిళనాడు నుండి ఆంధ్ర విభజన తర్వాత ఆంధ్ర తీవ్రంగా నష్టపోయింది కేవలం పెరియార్ మార్క్ బీసీ రాజకీయ వారసత్వం ఇక్కడ లేకపోవడమే వలన. నేడు దాని పర్యవసానాలు, రెడ్డి, కమ్మ సర్కారులు చేతిలో రాష్ట్రం కేవలం కులరాజకీయంతో నాశనం అయిపోయి, అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండిటికీ దూరం ఐంది. అదే తమిళనాడు బీసీల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, సమన్యాయంతో దూసుకుపోతోంది. నాడు పెరియార్ చెప్పినట్టు రాజకీయ ప్రాధాన్యం కంటే కూడా స్వాభిమానం, గౌరవం ముఖ్యం. అది బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు కులాంధ్ర ప్రదేశ్ లో ఉందా అని నేడు ప్రశ్నిస్తున్నాము." "అంబేద్కర్ సూత్రం ప్రకారం అందరి ఓటు సమానమే అయినా, బీసీలకు వారి ఓటుకు మాత్రం ఎటువంటి రాజకీయ విలువ లేకుండా, ఓట్లు మీవి, సీట్లు మావి తరహాలో రాజకీయాలు రెడ్లు, కమ్మల చేతుల్లో ఇరుక్కుపోయాయి. ఒకప్పుడు రెడ్డి మంత్రి ఐతే ఒక ఎస్సీ డిప్యూటీ సీఎం మాట్లాడలేని పరిస్థితులు, కనీసం పక్కన కూర్చోడానికి లేకుండా చేశారన్న విషయాలు మనకు కొత్తేమీ కావు. ఇలా కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు." "దేశం మొత్తం మీద కులమే శాసిస్తోంది. ఎక్కడైనా కుల రాజకీయమే. ఈ పరిస్థితుల్లో మనం ఎంతమందిమో మనకు తెలియాలి, అప్పుడు మన హక్కులు, ప్రాతినిధ్యం, నిధులు, నియామకాలు ఎంత అందివచ్చాయో, ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. దీనికి కేవలం కులగణన మాత్రమే పరిష్కారం. సమగ్ర కులగణన మరి ఎందుకు ప్రభుత్వం చేపట్టదు? ఎందుకంటే వీరికి మన బలం ఎంతో ప్రపంచానికి తెలియడం ఇష్టం లేదు. హనుమంతునికి తన బలం ఎవరైనా పొగిడి గుర్తి చేస్తేగానీ తెలియనట్టే, మన బీసీలం, మనకు మన బలం తెలియట్లేదు. అందుకే ఇటువంటి పోరాటాలకు మరింతగా యువత, నేతలు, అన్ని వర్గాల బీసీ ప్రజలు కదలి రావాలి. అప్పుడే మనకు నిలదీసే ధైర్యం, బలం వస్తుంది." "అన్ని పార్టీల్లో ఉన్న బీసీ లీడర్లులు, తెదేపా కానీ, వైసీపీ గానీ, బయటకు రావాలి, మీ మీ పార్టీలకు కూడా తెలియాలి. అధికారం మీదగ్గరే పెట్టుకోండి. ఈ రోజున 29 ఎస్సీ ఎమ్మెల్యేలు , 7 ఎస్టీలు, 40 మంది బీసీలు ఉన్నారు. ఈ సంఖ్య వందకు చేరితే అప్పుడు కలిసికట్టుగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేయటం జరుగుతుంది. కేవలం బీసీ ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితేనే సమాజంలో ఎస్సీలు, ఎస్టీల కోసం పోరాడే గొంతులు పెరుగుతాయి, బలం పెరుగుతుంది. బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రధాన పార్టీలు నిలబెట్టలేకపోతే ఇతర బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటామని బీసీలు గట్టిగా ఈ పార్టీలకు గుణపాఠం చెప్పాలి. అప్పుడు కానీ ఈ పార్టీలోని బీసీ నాయకులు కళ్ళు తెరవరు." ఈ మహాధర్నాలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి, రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ అంగడాల పూర్ణచంద్ర రావు, ఇతర బీఎస్పీ మరియు బీసీ సంఘాల నేతలు ప్రసంగించి, కులగణన డిమాండ్ పై తమ పోరాటం తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.


# త్రిలోక్ చంద్ జైన్ భౌతికకాయానికి పులమాలలు వేసి నివాళులు అర్పించిన

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 18: మహాలక్ష్మి టెక్స్ టైల్స్ అధినేత త్రిలోక్ చంద్ జైన్ నేడు ఉదయం అనారోగ్యం కారణంగా మృతి చెందగా ఆయన భౌతికకాయానికి పులమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# గండి క్షేత్రంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం



చక్రాయ పేట (కదిలించే వార్త) జనవరి 18: కడప జిల్లా చక్రాయపేట మండలం మారెళ్ళ మడక గ్రామం గండి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశానుసారం "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమమును దేవస్థానం సిబ్బంది అందరూ కలిసి పాల్గొనడం జరిగినది,



అందులో భాగంగా ఆలయ పరిసరాలు పాపాగ్ని నది తీరమున ఉన్నటువంటి మురికి బట్టలు ఇతర వ్యర్థపదార్థములను శుభ్రం చేసి ముళ్ళకంప చెట్లను నరికి వాటిని కాల్చి వేయడం జరిగినది , "స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర "ప్రతిజ్ఞ కార్యక్రమమును ఆలయ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆర్చి వద్ద ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వి కేసరి గారు, దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ కల్లూరు వెంకటస్వామి గారితో పాటు ఆలయ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది.


# గుడుంబా ను విక్రయించిన తయారుచేసిన కేసులు నమోదు చేస్తాం - ఎక్సైజ్ సీఐ తాతాజీ



ఆత్మకూరు (కదిలించే వార్త) జనవరి 18: ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను ఎవరైనా తయారు చేసిన విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎక్సైజ్ సిఐ తాతాజీ అన్నారు . శనివారం గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల, పెంచికలపేట, కటాక్షపురం గ్రామాలలో గుడుంబాను విక్రయిస్తున్న ఓదెల పద్మ, వంగేటి రాజలింగం, రాజయ్యలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గుడుంబాను, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ ఉన్నంత అధికారుల ఆదేశాలనుసారం విక్రయ దారులపై దాడులు చేసి కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఎవరైనా గుడుంబా విక్రయించిన తయారు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ జ్యోతి, ఎక్సైజ్ పోలీసులు రవీందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మన రాజ్యాంగంలో భారతీయత...!



భారత రాజ్యాంగంలోని భారతీయత ఏమిటి? భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభలలో మన సంవిధానంపై జరిగిన చర్చ ఆ ఆసక్తికరమైన ప్రశ్నను పూర్తిగా ఉపేక్షించింది. పాలక పక్షానికే కాకుండా ప్రతిపక్షానికీ అది ఒక ఇబ్బందికరమైన ప్రశ్నే. లోక్‌సభ ఎన్నికలలో సొంత మెజారిటీని సాధించుకోలేకపోయిన నేపథ్యంలో ప్రస్తుత దశలో ఆ ప్రశ్నను లేవనెత్తడం అంత వివేకవంతమైన పనికాదని పాలక పక్షం తప్పక భావించి ఉంటుంది. ఈ కారణంగా భారతీయ జనతా పార్టీ తన భావజాల పరమైన ఉత్సాహాన్ని నియంత్రించుకుని రాజ్యాంగాన్ని ప్రశ్నించే పనిని పార్లమెంటు వెలుపల తన మేధో మద్దతుదారులు, సహ ప్రయాణీకులకు వదిలివేసిందిబీ పార్లమెంటులో ప్రధానమంత్రి భారత రాజ్యాంగ పరిరక్షణకు తన నిబద్ధతను నొక్కి చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడంలో తమ ప్రభుత్వం అద్వితీయంగా వ్యవహరిస్తోందని ఆయన వివరించిన తీరు ఒక నిరర్థక హాస్య సన్నివేశంగా పరిగణించాలి. ప్రతిపక్షాలకు ఆ ప్రశ్న సైద్ధాంతికంగా ఒక జటిల సమస్యగా, సాంస్కృతికంగా చమత్కారపూరితమైనదిగా అనిపించి ఉండవచ్చు. కనుకనే అవి ఆ ప్రశ్నను నిర్లక్ష్యం చేశాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో సావర్కార్ గురించి ప్రస్తావించినప్పుడు ఆ ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు ఉద్యుక్తుడు అయినట్టు కనిపించాడు కానీ ఆయన దానిపై మనసు పెట్టలేదు. అలా ప్రస్తావించి ఇలా వదిలివేశారు. ఆ చర్చ యథావిధిగా రాజకీయ వాదోపవాదాలుగా, పరస్పరం బురదజల్లుకోవడంగా దిగజారింది. పాలక ప్రతిపక్షాలు పట్టించుకోనంత మాత్రాన ఆ ప్రశ్న ప్రాధాన్యం కోల్పోతుందా? రాజ్యాంగం పట్ల భారతీయ జనతా పార్టీ కొత్త శ్రద్ధాసక్తులు, ప్రేమానురాగాలను చూసి మనం మోసపోకూడదు సుమా! మన రాజ్యాంగబద్ధ గణతంత్ర రాజ్యంపై కనిపించీ కనిపించకుండా జరుగుతున్న ఒక దాడి మధ్యలో మనం ఉన్నాం. మరి ఈ దాడికి రాజ్యాంగం న్యాయబద్ధతను ప్రశ్నించడం ఒక అనివార్యత. ఆ సంవిధాన భారతీయతను ప్రశ్నించడమనేది రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారి బలమైన ప్రధాన భావజాల అస్త్రం. సందేహం లేదు, అదొక ఆలోచనాత్మకమైన ప్రశ్న. నిబద్ధతతో దానిని తర్కించవలసి ఉంది. మన రాజ్యాంగాన్ని చాలవరకు మన వలసపాలకుల భాషలో ఆలోచించి రాయడం జరిగింది. ఆధునిక పాశ్చాత్య రాజ్యాంగవాద ఆలోచనాస్రవంతి నుంచి గ్రహించిన అంశాలతో భారత రాజ్యాంగ రచనా నిర్మాణం జరిగింది. ఆ రాజ్యాంగం 'భారతీయ సంప్రదాయానికి 'విరుద్ధమైనది'., 'విదేశీయమైనది' అని రాజ్యాంగ సభలోనే పలువురు సభ్యులు ఆక్షేపించారు. దాని 'భారతీయత' గురించి పలు ప్రశ్నలు అప్పుడే లేవనెత్తడం జరిగిందనే విషయాన్ని మనం మరువ కూడదు. ఆధునికతావాద, విశ్వజనీన దృక్కోణం ఈ ప్రశ్నకు సబబైన సమాధానం కాబోదనే వాస్తవాన్ని కూడా అంగీకరిద్దాం. 'ఆధునిక భారత రాజ్యాంగం విధిగా భారతీయమైనదిగా ఎందుకు ఉండాలి?' అని ప్రశ్నించవచ్చు. అయితే ఇది ఆ ప్రశ్నకు మాటకు మాటమాత్రమే అవుతుంది. ఇటువంటి అనుచిత ప్రతినిందతో ప్రయోజనముండదు. ప్రతి రాజ్యాంగమూ తన సొంత సందర్భంలో సాంస్కృతిక వాస్తవికత అనే పరీక్షలో నిలబడాలి. ఈ ఆధునికతా ప్రతిస్పందన కూడా ప్రతికూలంగా పరిణమించవచ్చనే వాస్తవాన్ని విస్మరించకూడదు. ఆధునిక రాజ్యాంగ నిర్మాతలు గతం నుంచి పూర్తిగా వేరుపడడానికి తీవ్ర ఆసక్తి చూపారు. ఈ కారణంగానే అది భారతీయత నుంచి వేరుపడిందని, మన నాగరికతా విలువలకు పరాయిదిగా ఉన్నదనే భావన చాలా మందిలో ఏర్పడేందుకు దారితీసింది. అసలు భారతీయత అంటే ఏమి కాదో మొదట చూద్దాం. భారత రాజ్యాంగం భారతదేశ గతం నుంచి ప్రభవించిందికాదు. రాజ్యాంగ నిర్మాతలు దానిని అలా ఉద్దేశించలేదు. 'విదేశీ'మైనది ఏదీ అంటకూడదు, సోకకూడదు అని కూడా వారు భావించలేదు దానితో ప్రభవించింది కానేకాదు. ఒక లిఖిత రాజ్యంగం అవసరమైన ఆధునిక రాజ్య వ్యవస్థ సందర్భాన్ని వారు విస్మరించలేదు. ఈ రీత్యా భారత రాజ్యాంగం అనేది ఒక విరోధాభాస. అనూ చానంగా వస్తున్న మన జీవనస్రవంతికి సంబంధించిన ఏదో ఒక లక్షణం ఉన్నంత మాత్రాన అది భారతీయమైనదని చెప్పడానికి వీలులేదు. రాజ్యాంగ లిఖిత ప్రతిపై భారతీయ ఇతిహాసాలు, పురాణ గాథలను చిత్రించిన బొమ్మలు దాన్ని భారతీయమైనది చేయలేదు. భారత శిక్షా స్మృతికి భారతీయ న్యాయసంహితగా పునః నామకరణం దాన్ని భారతీయమైనది చేయలేదు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన

## క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి

## వైసీపీ అనంతపురం జిల్లా కమిటీ సమావేశం







అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 18: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా కమిటీ సమావేశం.. హాజరైన జిల్లా కమిటీ కార్యవర్గం, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి. ముందుగా మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నాయకులు క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి ఏడు నెలల్లోనే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై గ్రామ స్థాయి నుంచి పోరాటం చేద్దాం నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను త్వరలోనే నియమిస్తాం త్వరలో జిల్లా వైసీపీ కార్యాలయం ప్రారంభం.. అన్ని నియోజకవర్గాల్లోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు అందుబాటులోకి రావాలి. సమన్వయకర్తలు, జిల్లా కమిటీలోని నాయకులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి. ప్రజలకు ఏ సమస్య వచ్చినా మన పార్టీ ఆఫీస్ గుర్తుకు రావాలి. అక్కడికి వెళ్తే సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడతాయన్న భరోసా కల్పించాలి. పార్టీ ఒక్క పిలుపు ఇస్తే గ్రామ స్థాయి నుంచి క్యాడర్ కదలాలి. వైసీపీకి లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారు. వాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జమిలి వస్తాయో లేదో తెలియదు. అంతకుముందే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అందరూ సమాయత్తం కావాలి. కార్యకర్తల విషయంలో గతంలో జరిగిన తప్పిదాలు జరగవు. తప్పకుండా పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది. అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేస్తున్నారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొందాం. వైసీపీ బలోపేతంపై సూచనలు, సలహాలు ఇచ్చిన నియోజకవర్గాల సమన్వయకర్తలు.. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దామని, అందరూ ఐకమత్యంతో కలిసి ముందుకెళ్దామని పిలుపు

















### వైసీపీ జిల్లా కమిటీ సమావేశం తర్వాత ప్రెస్‌మీట్

### అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్

హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విఫలం అయ్యారు. ధనార్జనే ధ్యేయం గా టీడీపీ కూటమి నేతలు పాలన సాగిస్తున్నారు ప్రజాసమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం టీడీపీ కూటమి ఎమ్మెల్యేల కనుసన్నల్లో పోలీసులు పనిచేయడం బాధాకరం క్షేత్ర స్థాయి లో వైఎస్సార్ సీపీ ని బలోపేతం చేస్తాం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో తీర్మానం చేశాం వైఎస్ జగన్ కృషి వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11500 కోట్లు మంజూరు విశాఖ స్టీల్ ప్లాంట్ కు క్యాపిటీవ్ మైన్ కేటాయించాలి విశాఖ స్టీల్ ప్లాంట్ ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం చేయాలి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కామెంట్స్ చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలపై ధీటుగా పోరాటం చేస్తాం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ వల్ల చంద్రబాబుకే నష్టం వాటిల్లింది టీడీపీ కూటమి ప్రభుత్వంలో లుకలుకలు మొదలయ్యాయి మిత్రపక్షమే టీడీపీని మింగేస్తుందని రాజకీయ విశ్లేషకులు బహిరంగంగా చెబుతున్నారు మాజీ ఎంపీ తలారి రంగయ్య కామెంట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల గొంతుక పనిచేస్తుంది అన్నారు.

# బీసీ జనాభ ఎంత, ఎమ్మెల్యేలు ఎంతమంది: సర్కారులను నిలదీసిన బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ జే పూర్ణచచంద్ర రావు,

## సి. శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ సమన్వయ కమిటీ,

## – "పెరియార్ చెప్పినట్టు, ఆత్మగౌరవం లేని స్వాతంత్ర్యం స్వాతంత్ర్యమే కాదు, రాజకీయ స్వేచ్ఛ కన్నా గౌరవం మరింత ముఖ్యం" అన్నారు








అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 18: శనివారం, అనంతపురంలో బహుజన సమాజ్ పార్టీ మరియు బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కులగణన డిమాండ్ పై "మేమెంతో – మాకెంత" అనే నినాదంతో జరిగిన మహాధర్నాలో కులగణన పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బీసీ నేతలు,సి. శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ సమన్వయ కమిటీ, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఏపీ కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు, సి.














శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ సమన్వయ కమిటీ, ఇలా అన్నారు: "తమిళనాడు నుండి ఆంధ్ర విభజన తర్వాత ఆంధ్ర తీవ్రంగా నష్టపోయింది కేవలం పెరియార్ మార్క్ బీసీ రాజకీయ వారసత్వం ఇక్కడ లేకపోవడమే వలన. నేడు దాని పర్యవసానాలు, రెడ్డి, కమ్మ సర్కారులు చేతిలో రాష్ట్రం కేవలం కులరాజకీయంతో నాశనం అయిపోయి, అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండిటికీ దూరం ఐంది. అదే తమిళనాడు బీసీల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, సమన్యాయంతో దూసుకుపోతోంది. నాడు పెరియార్ చెప్పినట్టు రాజకీయ ప్రాధాన్యం కంటే కూడా స్వాభిమానం, గౌరవం ముఖ్యం. అది బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు కులాంధ్ర ప్రదేశ్ లో ఉందా అని నేడు ప్రశ్నిస్తున్నాము అన్నారు."



"అంబేద్కర్ సూత్రం ప్రకారం అందరి ఓటు సమానమే అయినా, బీసీలకు వారి ఓటుకు మాత్రం ఎటువంటి రాజకీయ విలువ లేకుండా, ఓట్లు మీవి, సీట్లు మావి తరహాలో రాజకీయాలు రెడ్లు, కమ్ముల చేతుల్లో ఇరుక్కుపోయాయి. ఒకప్పుడు రెడ్డి మంత్రి ఐతే ఒక ఎస్సీ డిప్యూటీ సీఎం మాట్లాడలేని పరిస్థితులు, కనీసం పక్కన కూర్చోడానికి లేకుండా చేశారన్న విషయాలు మనకు కొత్తేమీ కావు. ఇలా కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు అంటూ." "దేశం మొత్తం మీద కులమే శాసిస్తోంది. ఎక్కడైనా కుల రాజకీయమే. ఈ పరిస్థితుల్లో మనం ఎంతమందిమో మనకు తెలియాలి, అప్పుడు మన హక్కులు, ప్రాతినిధ్యం, నిధులు, నియామకాలు ఎంత అందివచ్చాయో, ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. దీనికి కేవలం కులగణన మాత్రమే పరిష్కారం. సమగ్ర కులగణన మరి ఎందుకు ప్రభుత్వం చేపట్టదు? ఎందుకంటే వీరికి మన బలం ఎంతో ప్రపంచానికి తెలియడం ఇష్టం లేదు. హనుమంతునికి తన బలం ఎవరైనా పొగిడి గుర్తి చేస్తేగానీ తెలియనట్టే, మన బీసీలం, మనకు మన బలం తెలియట్లేదు. అందుకే











ఇటువంటి పోరాటాలకు మరింతగా యువత, నేతలు, అన్ని వర్గాల బీసీ ప్రజలు కదలి రావాలి. అప్పుడే మనకు నిలదీసే ధైర్యం, బలం వస్తుంది అన్నారు." సి. శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ సమన్వయ కమిటీ, "అన్ని పార్టీల్లో ఉన్న బీసీ లీడర్లులు, తెదేపా కానీ, వైసీపీ గానీ, బయటకు రావాలి, మీ మీ పార్టీలకు కూడా తెలియాలి. అధికారం మీదగ్గరే పెట్టుకోండి. ఈ రోజున 29 ఎస్సీ ఎమ్మెల్యేలు , 7 ఎస్టీలు, 40 మంది బీసీలు ఉన్నారు. ఈ సంఖ్య వందకు చేరితే అప్పుడు కలిసికట్టుగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేయటం జరుగుతుంది. కేవలం బీసీ ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితేనే సమాజంలో ఎస్సీలు, ఎస్టీల కోసం పోరాడే గొంతులు పెరుగుతాయి, బలం పెరుగుతుంది. బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రధాన పార్టీలు నిలబెట్టలేకపోతే ఇతర బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటామని బీసీలు గట్టిగా ఈ పార్టీలకు గుణపాఠం చెప్పాలి. అప్పుడు కానీ ఈ పార్టీలోని బీసీ నాయకులు కళ్ళు తెరవరు." ఈ మహాధర్నాలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి, రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ అంగడాల పూర్ణచంద్ర రావు, సి. శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ సమన్వయ కమిటీ, ఇతర బీఎస్పీ మరియు బీసీ సంఘాల నేతలు ప్రసంగించి, కులగణన డిమాండ్ పై తమ పోరాటం తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.

# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

TATA CONSULTANCY SERVICES

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

## నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు

# 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

## వారాంతంలో కూడా భారీ నష్టాలు

# ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

**కరెన్సీ బలహీనత**

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

**టాప్ 5 లాసింగ్ స్టాక్స్**

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

**ఇక రంగాల వారీగా చూస్తే..**

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

**ఒప్పందాలు..**

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

# చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

**వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్‌అండ్‌టీ చైర్మన్**



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా



**స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు**

**డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు**

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

**సిప్‌లు ఆకర్షణీయం**

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

**మున్ముందు అనిశ్చిత పరిస్థితులే..**

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

**33 న్యూ ఫండ్ ఆఫర్స్**

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేట్లరైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు**
**సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్**

పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

**సెన్సెక్స్ 30 షేర్లలో..**

టాటా స్టీల్, జొమాటో, ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది. ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్,




ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.

# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు



**2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ**

**మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎస్‌టీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్స్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

**సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల**

కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710